క్లుప్తంగా

22న భక్తులకు అన్నదానం



నారాయణపేట రూరల్: అయోధ్య రామమందిరంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం చేయనున్నారు. స్థానిక బాపూనగర్ ఆంజనేయస్వామిఆలయంలో పేరపళ్లకు చెందిన జయశ్రీ, వెంకట్రాములు దంపతులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రామకృష్ణ అన్నదానం కోసం రూ.21,116ల చెక్కును శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో దూసాసీతారాములు, శ్రీనివాస్‌రెడ్డి, గుర్నాథ్‌రెడ్డి, మహేష్, రాజేష్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని దేవాలయాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్వ: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్‌అసిస్టెంట్ నల్లారెడ్డి ఆకస్మికంగా గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు.. కుటుంబానికి మనోధైర్యం కల్పించి అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. ఆయా గ్రామాల ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బంది నివాళులర్పించారు. ఆయనతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, శరణప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



మరికల్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కాళప్ప మాట్లాడుతూ మండలానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి 15క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పక్క సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, వారిపై కేసునమోదుచేసినట్లు ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్: గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జనవరి 20 వరకు ఆన్‌లైన్‌లో వంద రూపాయాలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్టీని బలోపేతం చేస్తాం

నారాయణపేట రూరల్ : జిల్లాలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని నూతన అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని, అందరి సహకారంతో ముందుకు పోతానని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన జలంధర్ రెడ్డికి పార్టీ పూర్వ అధ్యక్షుడు పీ.శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ, రతంగ పాండురెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్ అభినందనలు తెలిపారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు

మక్తల్: మున్సిపాలిటీలోని ఐకేపీ కార్యాలయంలో ఆధార్‌కేంద్రాలను శుక్రవారం ఏర్పాటుచేశారు. రెండు నెలల క్రితం ఆధార్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కోయశ్రీ హర్ష ఏర్పాటు చేశారు. శుక్రవారం పట్టణంలోని మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9:గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని అందరూ సహకరించాలని కోరారు.

నేడు యువక మండలి సమావేశం

మరికల్: అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై శనివారం యువక మండలి భవనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి ఇంటిపై కాషాయ జెండాతో పాటు ప్రతి ఇంట్లో పూజ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, రామస్వామి పాల్గొన్నారు.

జోరుగా ఇసుక దందా

- వాగుల నుంచి యథేచ్ఛగా తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు
- బోరుబావులు వట్టిపోతాయని రైతుల ఆందోళన



నేరడగం శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్(ఫైల్)

మాగనూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఇసుకదందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరూ అక్రమార్కులు మందిపల్లి, గజ్జరందొడ్డి, అడవిసత్యరం, మాగనూర్, వర్కూర్, నేరడగం గ్రామాల్లోని వాగుల నుంచి నిత్యం ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. మాగనూర్ మండల పెద్ద వాగు పరివాహక గ్రామాల్లో దందా జరుగుతున్నా.. స్థానిక అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మండలం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, పోలిసు అధికారులు స్పందించి మండలంలోని ఆయా గ్రామాలలో సాగుతున్న ఇసుక అక్రమ దందాపై ఉక్కుపాదం మొపాలని సమీప పొలాల రైతులు కోరుతున్నారు.

ప్రశ్నార్థకంగా భవిష్యత్..

అయితే మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వడంతో ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఇసుక తరలించారు. కాస్తా ఉన్న ఇసుకను అక్రమంగా తరలించుకుపోతుంటే భవిష్యత్ అవసరాలకు ఇసుక అనేది ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకోవచ్చు. భవిష్యత్ ఈ ప్రాంతం వాసులు ఇళ్లు నిర్మించుకోవడానికి మరో ప్రాంతం నుంచి అధిక మొత్తంలో డబ్బుల చెల్లించి ఇసుక కొనుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎండుతున్న బోర్లు..

ప్రస్తుతం మండలంలో చాలా వరకు వాగు పరివాహక ప్రాంత రైతులు ఎక్కువగా ఉన్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో సమీపంలోని భూగర్భ జలాలు అడుగంటి బోరుబావిల నుంచి నీరు రావడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం ఈ పరిస్థితి మరింత ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..



ఇసుక అక్రమంగా తరలిస్తున్న అంశం తమ దృష్టికి రాలేదు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేగ నిఘా ఏర్పాటు చేయించి , ఇసుక అక్రమ రవాణాను అడుకుంటాం. ముఖ్యంగా వీఆర్‌ఓలు లేక కొంత మేర ఇబ్బందులు ఏర్పడుతుంది.

- సతీష్‌కుమార్, తహసీల్దార్, మాగనూర్

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి



శిక్షణలో మాట్లాడుతున్న సీఐ శ్రీకాంత్‌రెడ్డి

నారాయణపేట రూరల్ : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో మర్యాదగా వ్యవహరించాలని వర్టికల్ అధికారి, సీఐ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్ని పీఎస్‌లలో పనిచేస్తున్న రిసెప్షన్, వర్టికల్ సిబ్బందితో స్థానిక జిల్లా పోలీస్‌కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉండాల్సిన తీరు, వచ్చే ప్రతి వ్యక్తితో ప్రవర్తించే విధానం తెలియజేశారు. అవసరమైన సమాచారాన్ని తప్పకుండా తెలియజేయాలని చెప్పారు, పోలీస్ వ్యవస్థలో రిసెప్షన్ పనితీరు. ఎంతో కీలకమైందని, పోలీసులపై ప్రజలకు నమ్మకాన్ని, గౌరవాన్ని కాపాడేందుకు కృషిచేయాలన్నారు. స్టేషన్ ఆవరణలోపల శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫిర్యాదులను వెంటనే ఎస్‌హెచ్‌ఓలకు తెలియజేప్పాలన్నారు. కార్యక్రమంలో ఐటీకోర్ శ్రీనివాసులు, రమేష్, శ్రీజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ శ్రీదేవి

మాగనూర్: పాఠశాలలో, కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీటీం ఇన్‌చార్జి ఏఎస్‌ఐ శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు షీటీం పోలీసుల ఆధ్వర్యంలో ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, అమ్మాయిల వేదింపులు, సెల్‌ఫోన్ వినియోగంతో ఏర్పడే అనార్థాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో, కళాశాలల్లో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు పాల్పడిన వెంటనే షీ టీం పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398కు లేదా డయల్ 100కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింహులు, షీటీం బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సంఘం జిల్లా నాయకులు

కోస్గి: ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచి, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం జీఓ 51అమలు చేస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అమలు చేస్తుందని, జనాభాను బట్టి కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షుడు రాములు, నాయకులు బాలయ్య, వెంకటయ్య, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ఓటర్ల నమోదు

మద్దూరు: నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం ఈ నెల 20, 21 తేదీలో మద్దూరు, కొత్తపల్లి మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జయరాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందు కోసం పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని గుర్తుచేశారు. ఇందు కోసం ఫాం 6ను నింపించాలని సూచించారు. అలాగే మరణించిన వారి ఓటర్లను తొలగించడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన పేర్కొన్నారు.

ఇంటర్ విద్యను ప్రోత్సహిద్దాం



క్యాలండర్ విడుదల చేస్తున్న డీఐఈఓ రియాజ్ హుస్సేన్

నారాయణపేట రూరల్: జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను అభివృద్ధిచేసేందుకు కృషి చేద్దామని డీఐఈఓ రియాజ్‌హుస్సేన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వార్షిక ఫలితాల్లో రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిద్దామని, టెన్త్ తర్వాత విద్యార్థులు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లకుండా స్థానికంగా చదువుకునే విధంగా మోటివేట్ చేద్దామన్నారు. మద్దిలేటి, అబ్దుల్ ముజీద్, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రావు, మురళీధర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



పాఠశాలను తనిఖీచేస్తున్న ఎంఈఓ

మక్తల్: పాఠశాలలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని గుర్లపల్లి, వనాయికుంట ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులు సాధించిన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాజరు నమోదు వందశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, బాల్‌రాజ్, రాంగోపాల్, సీఆర్‌పీ అనిత తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాపై అవగాహన



మాట్లాడుతున్న ఏఈఓ మోహన్

కృష్ణా: ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ నేనావత్ మోహన్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఖాన్‌దొడ్డిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగుచేసిన వరి, మిర్చి సాగు వాటి నిర్వాహణ, మార్కెట్ తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మీ, ఉప సర్పంచ్ అశోక్‌తోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ప్రశంసాపత్రం

ఊట్కూరు: మండలంలోని జీపీఎస్ పాఠశాలలో ఆంగ్లబోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు అనితకు శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పోస్టుద్వారా ప్రశంసా పత్రాన్ని పంపించారు. రీసోర్స్‌పర్సన్‌గా మండలంలో తోటి ఉపాధ్యాయులకు ఆంగ్లభాషపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు సైతం ఆంగ్లభాషపై పట్టు సాధించేందుకు కృషి చేయడంతో ఆమెకు ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ పంపినట్లు హెచ్‌ఎం శ్రీవిద్య విలేకరులకు తెలిపారు. ప్రశంసా పత్రం రావడంపై తోటి ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, రవికుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

హెచ్‌ఐవీ, సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైఆర్‌జీ సంస్థ ప్రతినిధులు

మద్దూరు: మండలంలోని రెనివట్లలో వైఆర్‌జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో హెచ్‌ఐవీ, టీబీ, సీజనల్ వ్యాధులపై సంస్థ డీఆర్‌పీ శ్రీకాంత్‌రెడ్డి, సూపర్‌వైజర్ కృష్ణ అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన వారు హెచ్‌ఐవీ పరీక్షలు చేయించుకోవాలని, ఈ వ్యాధిపై అవగాహన కల్గి ఉండాలని, వ్యాధి ఏ విధంగా సంక్రమింస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం ప్రేమమ్మ, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ఆశావర్కర్లు గోవిందమ్మ, నాగేంద్రమ్మ, ఫాతిమాబేగం, అనంతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, మహిళలు పాల్గొన్నారు.

ప్రసూతి కానుక రూ. 50వేలకు పెంచాలి



నగదును అందజేస్తున్న నాయకులు

ఊట్కూరు: కార్మిక సంక్షేమశాఖ ద్వారా భవన కార్మికులకు అందుతున్న ప్రసూతి కానుకను ప్రభుత్వం రూ. 50వేలకు పెంచాలని కార్మికసంఘం నాయకుడు కనక రాయుడు కోరారు. శుక్రవారం మండలంలోని పెద్దపొర్లలో సాబమ్మకు పెళ్లికానుక రూ. 30వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ బాలకిష్టప్ప, అశోక్, రమేష్, కుర్మయ్య, హన్మంతు పాల్గొన్నారు.

పంట వివరాల నమోదు



మాగనూర్: మండల పరిధిలోని తళంకేరిలో శుక్రవారం ఏఈఓ అపర్ణ ఆధ్వర్యంలో పంటల వివరాల నమోదును నిర్వహించారు. గ్రామ పరిధిలో సాగుచేసిన వరి పంటను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తప్పకుండా పంటసాగు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

గ్రామ పంచాయతీల బడ్జెట్‌పై గ్రామసభలు



మద్దూర్‌లో గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి



మాగనూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ శశికళ

మద్దూరు: 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీల్లో ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం నిధులు తదితర అంశాలపై శుక్రవారం మండలస్థాయి అధికారులతో శుక్రవారం గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సభలను నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను ప్రాధాన్యత క్రమంలో ఏ విధంగా ఖర్చు చేయాలని ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ విజయలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో నిర్వహించే గ్రామ సభలకు అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ శశికళ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పలు అంశాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సభలో 50మందికి తగ్గకుండా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ప్రధాన సమస్యలపై సభలో చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నర్సరీలు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


తంగిడిలో గ్రామసభ

కృష్ణా: మండల పరిధిలోని తంగిడిలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. ప్రధానంగా గ్రామ సభలో అభివృద్ధికి గాను అన్నిశాఖల అధికారుల సమక్షంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివరాలను అధికారులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్‌పాషా, ఏపీఎం రాజు, పంచాయతీ కార్యదర్శి స్వానాథ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో..

కృష్ణవేణి పాఠశాలలో శ్రీరాముడి ఉత్సవం



శ్రీరామ ఆకృతిలో కూర్చొన్న విద్యార్థులు

మద్దూరు: ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహా ప్రాణపతిష్టను పురస్కరించుకొని మండలంలోని కృష్ణవేణి పాఠశాలలో శ్రీరాముడి ఉత్సవం నిర్వహించారు. ఈమేరకు.. శ్రీరాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడి చరిత్ర విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు 'శ్రీరామ' అకృతిలో విద్యార్థులను కూర్చొబెట్టారు. ఈ సందర్భంగా ఉత్సవాన్ని ప్రతి ఒక్కరూ పండగల చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జనార్దన్, నారాయణరెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఇజ్‌తిమా ధార్మిక సదస్సు జయప్రదం చేయండి

అమరచింత: జడ్చర్ల పట్టణంలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న ఇజ్‌తిమా ధార్మిక సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం పట్టణంలోని జామియా మసీదులో గోడ, కరపత్రాలు విడుదల చేశారు. దావతే ఇస్లామి, ఇండియా (సున్నతో భరా) నిర్వహించే సదస్సులో ప్రవక్త సందేశాలు, అల్లా చూపిన మార్గం సమాజ్ ప్రాముఖ్యత గురించి వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. హమ్మద్ రఫీ, పాషా, మైస్ పాల్గొన్నారు.

శ్రీరాముడి ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు



ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న ఆలయం

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముడి ఆలయ ప్రారంభోత్సవానికి నిర్వాహకులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. నేటినుంచి ఆలయ ప్రారంభోత్సవం కానున్నాయి. దీంతో గ్రామంలో శ్రీరాముడి దేవాలయం నిర్మించాలని గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి సొంత డబ్బులతో పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభించిన తరువాత గ్రామస్తుల చందాల ద్వారా దాదాపు రూ.16లక్షలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.కోటీ రూపాయలతో నిర్మాణం పూర్తిచేశారు. ఆలయ నిర్మాణంతోపాటు కల్యాణ మండపం కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటి నిర్మాణం రెండు రోజులలో పూర్తవుతుంది. అయితే అత్యంత తక్కువ ఖర్చుతో ఫంక్షన్‌హాల్‌లో వివాహా శుభకార్యాలు చేసుకునేందుకు గ్రామస్తులకు వేసులుబాటు అవుతుంది.

ప్రారంభోత్సవాలు..

20న గణపతిపూజ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం 21న ప్రాతకాల పూజ, సాముహిక హోమాలు, ఉత్సవమూర్తుల ఊరేగింపు, 22న ప్రాతకాల పూజ, విగ్రహప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, ప్రథమారాధనం కార్యక్రమాలు కొనసాగుతాయి.

గ్రామ క్షేమం కోసం..



గ్రామంతోపాటు మండలంలో ఎక్కడ శ్రీరాముడి ఆలయం లేదు. సొంత నిధులతో ఆలయ నిర్మాణం ప్రారంభించాం. గ్రామస్తులు కూడా చెందాల ద్వారా రూ. 16 లక్షలు అందజేశారు. ఆలయ ప్రారంభోత్సవానికి మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు పాల్గొనాలని కోరుతున్నాం.

- వెంకట్‌రెడ్డి, రైస్‌మిల్ యాజమాని, మందిపల్లి

ప్రార్థనాలయాలు శాంతికి చిహ్నాలు

ఆత్మకూర్: ప్రార్థనాలయాలు శాంతికి చిహ్నాలని, ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం సమయం కేటాయించి అక్కడకి వెళ్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర కల్లుగీత డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, పాస్టర్ సుమన్, కౌన్సిలర్ చెన్నయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో ఎంబీ యేరుషలేం చర్చి 39వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ నిబంధనలను పాటిస్తూ ప్రేమ అనురాగాలతో కలిసి జీవించాలని ప్రభువు ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలని, ఈర్ష, అసూయ, ఇతర చెడుమార్గాలు, చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

చర్చి అభివృద్ధికి రూ.5 లక్షలు

ఖానాపూర్‌లో ఎంబీ యేరుషలేం చర్చి అభివృద్ధి కోసం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ద్వారా రూ.5 లక్షలు నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని కేశం నాగరాజుగౌడ్ ప్రకటించారు. కార్యక్రమంలో అయ్యూబ్‌ఖాన్, తులసీరాజ్, రహ్మతుల్లా, రవీందర్, బాబు, మహేందర్‌రెడ్డి, అస్మతుల్లా, ఎండీ రఫీక్, నాగేష్, షంషీర్, గోపాల్, రాజు, కుర్వ రవి, క్రైస్తవులు పాల్గొన్నారు.



నాగరాజుగౌడ్‌ను సన్మానిస్తున్న క్రైస్తవులు